ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Thursday, January 14th, 2010



సదస్సులో జస్టిస్ సంతోష్‌హెగ్డేతో మాట్లాడుతున్న విద్యార్థినులు

# అక్రమ కట్టడాల సక్రమం చెల్లదు

(మొదటి పేజీ తరువాయి)

క్రమబద్ధీకరించరాదు. ఒకవేళ అలా చేస్తే అది చట్ట వ్యతిరేకమవుతుంది' అని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం ఆర్డినెన్స్ జారీ చేయాలని మంగళవారం ఇక్కడ జరిగిన మంత్రివర్గ సమావేశం గవర్నర్ భరద్వాజ్‌కు సిఫార్సు చేసింది. బెంగళూరులోను, రాష్ట్రంలోని పలు నగరాల్లోను తగిన అనుమతుల్లేకుండా కట్టిన నిర్మాణాలపై నిర్ణీత జరిమానా విధించి సక్రమం చేయడంతో పాటు వేలాది కోట్ల రూపాయల రాబడిని మూటగట్టుకోవచ్చని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నేపథ్యంలో హెగ్డే మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**వారు అవిభక్త కవలలు**

హెగ్డే మాట్లాడుతూ భవిష్యత్తులో అంగుళం మేర కూడా అక్రమ నిర్మాణాలు తలెత్తకుండా పకడ్బందీ చట్టాన్ని రూపొందించాల్సి ఉందని హితవు పలికారు. సమాజానికి అవినీతి పిడుగుపాటు లాంటిదని ఆక్రోశించారు. అవినీతి అక్రమాలకు పాల్పడటంలో రాజకీయులు, ప్రభుత్వ సిబ్బంది అవిభక్త కవలలని ఎద్దేవాచేశారు. అవినీతికి పాల్పడిన సిబ్బందికి వ్యతిరేకంగా క్రిమినల్ కేసుల నమోదుకు వెనుకంజ వేసే ప్రభుత్వం అలాంటి వారి సస్పెన్షన్లను రద్దు చేసి పదోన్నతుల్నీ ఇస్తోందని విమర్శించారు. గతంలో అవినీతిపరులు ఎవరని వెదకాల్సి వచ్చేది. ఇప్పుడు నీతిమంతులు ఎవరో కాగడాతో అన్వేషించాల్సి వస్తోందని ఆక్రోశించారు. నిజాయితీ, శ్రమతో లభించిన ఆదాయంతో తృప్తిపడాలని పిలుపునిచ్చారు.